శ్రీ

సర్వేశ్వర శతకము

కృతికర్త

'విద్వాన్' పింజల సోమశేఖరరావు

ముద్రణ : లిబర్టి ప్రింటర్స్ చీరాల

1986 మూల్యము 2-00

మున్నుడి

దీనికి ముందు నా ప్రకటించిన కాశివిశ్వేశ్వర శతకము చాలవరకు స్తుత్యాత్మకము కాగా సర్వేశ్వర శతకమిది ఉపదేశాత్మకము. అది పూర్వఖండమయిన ఇది ఉత్తరఖండము. ఇందొకటి ప్రకటించి ఒకటి ప్రకటింప కుండనేలయని కాశివిశ్వేశ్వర శతకముతోబాటు సర్వేశ్వర శతకమున్ను ప్రకటించు నవకాశము గలిగించిన జగములమ్మ చౌడమ్మ కృపకు హర్షించుచున్నాను. సహృదయ భక్తలోకమీ ఉభయకృతుల ఉపయోగము గుర్తించెనేని నా కలము ధన్యము.

ఇట్లు

గ్రంథకర్త

ఓం

సర్వేశ్వర శతకము

శ్రీ కైవల్య రమాధురంధర! సునాశీరాది నానాసురా
నీకామోదకరా! పరాత్పర! హరా! నిర్వ్యాజహృద్భాసురా!
లోకాధీశ్వర! లోకరక్షణపరా! లోకార్తినాశంకరా!
నీకన్నం బరులేరు లేరు మనువన్ నిక్కంబు సర్వేశ్వరా! 1

శ్రీవిజ్ఞానసుధా పదార్థమునకై చిత్తంబు సక్తంబుగా
నీవాల్లభ్యములే కలభ్య మగుటం జింతించి త్వత్పాద రా
జీవద్వంద్వము నాశ్రయించి కవితాశ్రీమద్విధానంబు నీ
సేవాధర్మము గొంటి నన్ను దరికిం జేకొమ్ము సర్వేశ్వరా! 2

నా యజ్ఞానకృతాపరాధశతము న్మన్నించి సంసారమో
హాయత్తాత్ముని నన్ను పారతర మార్గాయత్తునిం జేసి సు
శ్రేయోబంధుర జన్మతారకతకున్ సిద్ధంబు గావింపవే!
నాయభ్యర్థన వ్యర్థమున్ సలుపకే! నాతండ్రి! నర్వేశ్వరా! 3

నే నేపద్యము వ్రాయ బూనుకొనినన్ నిన్ముందు డెందంబు నన్
ధ్యానింతున్ గ్రహియింతు లేఖిని, సముద్యద్గాంగధారా సమా
నానూనక్రియ భావనానుగమమై నావాణి పల్కింపవే!
శ్రీనాధప్రముఖామరార్చితపదా! శ్రీకంఠ! సర్వేశ్వరా! 4

అవధారో ప్రభు! నీ యనంతగుణలీలాదిప్రభావంబులం
గవితావల్లికి మీద గొంత పలుకంగా బూనుకొన్నాడ న
వ్యవధానంబుగ నీకృపార్థిని మదీయాకాంక్ష పండింపవే!
నవమాధుర్య సుధానుగుంఫముల న్నాకిచ్చి, సర్వేశ్వరా! 5

నీతేజం బఖిలాండకోటిమయమై నిండారి తారాగ్రహ
వ్రాతంబై రవిచంద్రులేర్పడి దివారాత్రంబులౌ నద్ది లే
దే తథ్యంబు సమస్తలోకము గళాహీనంబునై దుస్తమో
ఘాతంబై వృథయై కనంబడునుగా భూతేశ! సర్వేశ్వరా! 6

ఇదమిత్థం బని చెప్పఁకొంట కిల నీ వేరూపుతో నుఁదొ? నీ
కెదియో నామము? నామరూపములు లేనేలేవు నీ కాదియుం
దుదియున్ లే దని చెప్పుచుందురు మహాత్ముల్; నిన్ను గుర్తించుటె
ట్లో? దురూహ్యంబుగ దోచుచున్నయదిరా లోకేశ! సర్వేశ్వరా! 7

ఎటు వీక్షించిన సాక్షిమాత్రికుడనై యీ వొక్కరుం డుందు విం
కెటు నీకన్నులు గప్పి పాపము లెవం డేమాచరింపంగనౌ?
నెటు దప్పించు కొనంగనౌ నికను తండ్రీ! మృత్యుదంష్ట్రావిశం
కట వక్రక్రకచంబు లందు బడి ముక్కల్గాక, సర్వేశ్వరా! 8

స్మరకీటంబును గీటడంచి, పరమాజ్ఞానావృతం బైన బం
ధురదుర్మోహతమస్సమూహమును నిర్ధూతంబు గావించి, భా
సుర శీతాంశుకళాశిఖాకలితమై శోభించి యోగీశ్వరే
శ్వరహృద్గేహము లందువెల్గుదువు దీపం బట్లు సర్వేశ్వరా! 9

త్రిదివేశస్తుత! నీనియోగమున గాదే భూతపంచంబునం
దెది యేరీతి నియోగితం బగు? నదట్లే విశ్వజీవప్రజా
భ్యుదయంబున్ ఘటియించు నీదునియమం బొక్కింతలేదేని యుం
గదలం జాలదు గడ్డిపోచ తుదకుం గాలాత్మ! సర్వేశ్వరా! 10

బ్రహ్మాండంబుల నేర్పఱించి-అధికారంబుల్ ప్రధానంబుగా
బ్రహ్మేంద్రాదుల కప్పగించి తదుపుల్ పాడైన నా దమ్మహా
బ్రహ్మాండస్థితి జీవకోట్ల బ్రళయద్వారంబున నైవ్వతువో
బ్రహ్మోపేంద్రమహేంద్ర వందితపదాబ్జా! శర్వ! సర్వేశ్వరా! 11

నీ సంకల్పము సృష్టియౌ జగతికిన్ నీయల్క నాశం బవున్
నీ సంతోషము రక్షయౌ నిజముగా నీవే జగత్కల్పనా
వ్యాసంగంబు ఘటించి పెంచి హరియింపం గర్తవున్ భర్తవున్
నీసర్వోపగతస్థితిం బొగడగా నేజాల సర్వేశ్వరా! 12

నీయందే ప్రభవించి భూతవితతుల్ నీయంద లీనం బగున్
నీయందే విధి విష్ణు రుద్రు లాదవెన్ నీవే సమస్తంబు, నీ
వే యింద్రుండవు సూర్యచంద్రులును నీవేయగ్నియు న్నీవెయా
మ్నాయోద్దిష్టము నీవె నీవె జగదైకాద్యంబు సర్వేశ్వరా! 13

ప్రణవంబే సుమి నీస్వరూప మఖిలబ్రహ్మాండముల్ నీనితాం
త నిశాంతంబులు, నీదు వాఙ్మయము లెన్నన్ వేదముల్ దుష్టశి
క్షణమున్ శిష్టజనాభిరక్షణము యుష్మద్వర్తనంబుల్ జగ
ద్గణనీయప్రభుతాధురంధరుడ వౌగా నీవు సర్వేశ్వరా! 14

వేలల్ దాటి నదీనదంబులు మహావేగప్రవాహంబులన్
మూలాంభోనిధి యందు జేరు కరణిన్ భూమిన్ శతానేకముల్
వేలున్ లక్షలు కోట్ల సంఖ్యలకునై వీవే సముద్భూతమై
నీలోనే లయ మందు భూతవితతుల్ నిక్కంబు సర్వేశ్వరా! 15

అజునం దీవ రజోగుణస్థితుడవై యవ్యాహతప్రక్రియన్
ద్రిజగంబుల్ సృజియింతు జీవతతులన్ స్త్రీపుంసకద్వంద్వ భా
వజముల్చేసి, తదీయలైంగిక రతివ్యాపార మార్గంబునన్
సృజనవ్యాప్తి యథాతథం బగు నటుల్ చిత్రంబు సర్వేశ్వరా! 16

హరియం దీవ రహించి సత్త్వగుణ భవ్యశ్రీకళాదీప్తి నిం
పరిరక్షింతువు స్రష్టృ నిర్మిత జగద్వ్రాతంబులన్, లోకభీ
కర దుర్వార నిశాచర ప్రకృతి భంగం బందగా జేయుచుం
బరిపూర్ణస్థితి శిష్టులం బెనుచుచున్ భద్రాత్మ! సర్వేశ్వరా! 17

హరునం దీవ తమోగుణాత్మకుడుగా నజ్జాతగర్భాండముల్
భరమై నప్పుడు భూతపంచకగతుల్ ప్రధ్వస్తమై నప్పుడున్
మరలన్ లోకపునర్వినిర్మితికి సంవర్తంబు నందున్ జగ
ద్ధరణప్రక్రియ నాచరింతు వటె లోకాధీశ! సర్వేశ్వరా! 18

కళంకం బగు భక్తినిశ్చలత నీయం దుంచి చిత్తంబు దా
నొకమాటేని "శివాయతే" నను యటం జొక్కింత ధ్యానించినన్
శకలీభూతములౌ భవాద్రు లఘనాశం బౌను పెన్దూది కు
ప్పకు నిప్పానిన యట్లు దక్షదమనా! ఫాలాక్ష! సర్వేశ్వరా! 19

భయముల్ మానిచి గండముల్ద్రొలచి ప్రోవ న్నీదుమృత్యుం
హ్వాయ మంత్రింబదిచాలు-చాలగ మదిన్ ధ్యానింతునిత్య
భయముల్ మానిచి గండము ల్ద్రొలచి కాపాడంగదే ముము
ర్ద్వయ! నిర్లేప నిరామయాదిగుణదీపా! దేవ! సర్వేశ్వరా!

రుద్రా! సారకృపాసముద్రా! కవితారూపంబుతో నిట్లు ని
ర్నిద్రప్రక్రియ నీకు బూజ లిడుచుంటిన్ భక్తి భావంబుతో
ముద్రల్ పడ్డ యెడందనుం దుడుపకే ముక్కంటి! ముక్త్యై
భద్రోపస్థితి సంఘటింతువుగదే! ప్రార్థింతు సర్వేశ్వరా!

ఈశా! సంసృతివిస్తృతంపు ఝరిలో నేమౌదునో యంచు
నాశంకించెద నాకు భద్రగతి నీవై కల్పనల్ చేసి నన్
గ్లేశోత్తుంగ తరంగ రింగణములో గీడ్పొందగానీక ని
ర్దేశింపం గదె నాకు భక్తి తరణిన్ దేవేశ! సర్వేశ్వరా!

కవితాయోగ మిదొండు తప్ప నెఱుగంగా నైతి నష్టాంగ
గ విశేషంబులు నిష్ఠలుం దపములుం గావింప నాచేతగా
నివి, యేకాగ్రత యున్న నావలన గానేకా దికేరీతి ము
క్తి విధానంబున కేను పాత్రుడగుదుం దివ్యాత్మ! సర్వే

యోగీంద్రుం డవికల్పుడై ప్రణవనాదోపాసనం జేయుచ
వే గాంచుం గనులార విశ్వమయమౌ నీతేజ, మీ సాహి
యోగం బందున వృత్తబంధములతో యోగించి నిన్ బా
యోగింపింపవె నీదు దర్శనమహాయోగంబు రేస్వశ్వరా!

భవపాథోనిధి యానపాత్రము మహాపాపావనీధ్రచ్ఛిదా
పవికల్పంబు దురీషణత్రయ విషవ్యాళావళీగారుడ
ప్రవరం బయ్యరిషట్క కంఠలతికా ప్రస్ఫీత కౌక్షేయమున్
భవదీయం బగుభక్తి నిమ్ము తరియింప గల్గు, సర్వేశ్వరా! ౨౫

వయసా వర్విడి పోయెడిన్ రవిరథాశ్వంబుల్ ప్రతీచీదిశన్
రయమాతం బరువెత్తు చందమున వార్ధక్యంపు చిహ్నంబు ల
న్నియు నొక్కొక్కటి వెక్కిరించుచును మేనిం దోచె, నన్నింకనే
నియు నీభక్తికి ద్రిప్పవే! సుకృతినై నిస్సందు సర్వేశ్వరా ౨౬

పవమానాహత దీపికాకళికరేవం జంచలం బౌచు నా
యు వనిత్యం బని తెలిపోయినది నిత్యోపస్థితిం బొంచి మృ
త్యువు తాభీకరదంష్ట్రిలం దెఱచి వే దూకంగ నుంకించెడున్
శివ! నీ సేవకు దొందరించెడునయా! చిత్తంబు సర్వేశ్వరా! ౨౭

మనసా చంచల చంచలాలతికసామ్యం బౌచు నైశ్చల్యముం
గనగా జాల దొకింత యింద్రియతురంగశ్రేణిపై స్వారిచే
యనె తా నెప్పుడు జూచు, లోబడని చిత్తం బింద్రియ స్వైరవృ
త్తిని శాసింపదు దక్కు నెట్టులికముక్తి శ్రీలు సర్వేశ్వరా! ౨౮

ఒకవంకం బరువెత్తు ప్రాయ మది యాయుర్దాయ చాంచల్యమిం
కొకవం కింకొకవంక స్వైరగతిలో మారేగు నయ్యింద్రియ
ప్రకరం బింకొకవంక పెందికమకం బట్టించు చిత్తంబు నె
ట్లిక నీబిడ్డని దిద్ది ముక్తి నిడెదో! యీశాన! పర్వేశ్వరా! ౨౯

ఆధుల్ వ్యాధులు నొండొకంశు గుమియై యాత్మాదిదార్ఢ్యంబులన్
శైథిల్యం బొనరింప లేవ గదలన్ శక్తుండునుం గాక తా
సాధించు న్నరుడేమి? మేన జవమున్ సత్వంబు నున్నప్పుడే
సాధింపన్ వలె గాక ముక్తిపథముల్ సర్వజ్ఞ! సర్వేశ్వరా!

చా వన్నంతనె జీవికిన్ భయ మెదన్ సంప్రాప్తమౌ నేమి? యీ
చావుల్, పెక్కులు వెన్క జచ్చినవియే చచ్చున్ మఱింకెన్నియో
చావుల్ కావివి జీవి కెన్నటికినిం జావుల్ నిజం బెన్నగా
జావంగావలె గర్మసంచితము తా జావంగ సర్వేశ్వరా!

యుక్తాయుక్తవిచక్షణారహితులై యున్మత్తులం బోలి యు
ద్రిక్తప్రక్రియ శుద్ధపాశవికవృత్తిన్ వర్తిలం గా దిలన్
వ్యక్తుల్ శాణనిఘృష్ట రత్నములుగా వ్యక్తిత్వముం బొంది నీ
భక్తుల్గావలె ముక్తులౌదు రపుడో భస్మాంగ! సర్వేశ్వరా!

పడుచుం బ్రాయము ముగ్ధకాంతల తనుస్పర్శాది సౌఖ్యంబులం
గడవం బుచ్చి జరాభరంబు హృదయోత్కంపంబుగా గుక్కటం
బడి విణ్మూత్రము లందు మున్గుచును కూర్పాటు ల్వడేనాడు ని
యడుగుందమ్ములు గొల్వగా నగునె? పశ్వత్ఫాల! సర్వేశ్వరా!

అమరేంద్రప్రతిమాన వైభవము లభ్యం బైన రంభాసమా
గమ సౌఖ్యంబులు నివ్వటిల్లినను మేఘస్పర్శ సౌధాంతరా
శము లందుం దతహంసతూలికల నిద్రిల్లొప్పయినం దృప్తిలే
శమునుం బొంద డిదేటి మానవుని తృష్ణాగ్రంథి? సర్వేశ్వరా!

తతపాథోధి పరీతరాజ్యపదవీ ధౌరేయులై విశ్వవి
స్తృత విఖ్యాతి గడించి రాజు లొకరుం జీమంత కొంపోయిరే?
సతతం బంచు దలంతు రేల? యిటు లైశ్వర్యంబు లారూఢగ
ర్వితచేతస్కులు మానవుల్ కటకటా! విశ్వాత్మ! సర్వేశ్వరా! 35

కలలం బోలిన మాయదారి సుకముల్ గాక్షింపగాబోవ క
త్యలఘుజ్ఞానబలంబుతో నెఱిగి నిత్యానిత్య వస్తూత్కరం
బుల నీపై గురినిల్పు నెవ్వడతడే మోక్షంబు హస్తస్థితా
మలకన్యాయము పొందగా గలడు కామధ్వంస! సర్వేశ్వరా! 36

నీ సాయుజ్య మనన్యదుర్లభముగా నిష్కామకర్మంబునన్
నీ సేవ ల్పొనరించుచు న్నిరతము న్నీరూపె భావించుచున్
నీ సాక్షాత్కరము నంది కర్మఫలముల్ నిశ్శేషముల్గా భవ
చ్ఛిసాయుజ్యము పొందు శాశ్వతసుఖశ్రీలందు సర్వేశ్వరా! 37

పెండ్లామంచును బిడ్డపాప లనుచుం బ్రేమంబు దీమంబుగా
నిండ్లు న్వాకిళు లంచు నాపయిన నిం కేదేదియో పెంచుకొం
చేండ్లుం బూండ్లు గతించిపోవగ నరుం డింకెప్డు సంసారపుం
గండ్లుం బూన్చక ముక్తిమార్గమున కెక్కంగల్గు? సర్వేశ్వరా! 38

కాంతాకల్పిత సుందరస్మిత కటాక్షశ్రీ సమాకర్షిత
స్వాంతుల్ భ్రాంతులలో దగుల్కొని నరుల్ వక్రప్రవృత్తిన్ భవ
ధ్వాంతం బందున జీకుకన్ను లొదవన్ వర్తించి యంతంబునం
జింతం బొందిన సార్థకంబుగలదే చీమంత - సర్వేశ్వరా! 39

వేదంబుల్ పఠియించినం బలికిన న్వేదాంతముల్ సద్వచో
వైదుష్యంబు గడించినం గవితలో బట్టంబులే పొందినన్
నీదౌ భక్తి యొకింత లేనియెడల న్నిక్కంబుగా నేరికిన్
తేదయ్యా! యిక ముక్తికిం దెరువు లేనేలేదు సర్వేశ్వరా! 4

లక్షల్‌కూర్చిన కోట్లుపేర్చినను కాలప్రేరితుల్ కింకరుల్
రూక్షేక్షంబుల జూచి యంపమిడుచో రోదించుటేగాని యా
లక్షల్ కోట్లును లంచ మిచ్చుకొనగా రాదందు మున్మున్న యీ
శిక్షల్ కానడుగా నరుం డెటులొకో? శ్రీకంఠ! సర్వేశ్వరా! 4

ధనమున్ యౌవన ముండునంతవరకుం దా నైహికభ్రాంతులన్
మునుకల్ వెట్టుచు ముందువెన్కలు గనంబో డుద్ధతిన్ దౌష్ట్యము
పొనరించున్ గళబంధితంబులు కఫంబుల్ రా జరాభార మం
దున నేడ్చుం బరితాపవహ్ని బరితప్తుం డౌచు సర్వేశ్వరా! 4

స్వార్థంబే పరమార్థమంచు మదిలో భావించి యన్యార్థమై
యర్థం బింత వ్యయింప నప్డు బ్రతుకే వ్యర్థంబు? లోకార్థమై
స్వార్థత్యాగులు తాము పోయినను విశ్వం బందు సత్కీర్తితో
సార్థక్యంబును గాంతురీ జన్మకు నిలన్ సర్వజ్ఞ! సర్వేశ్వరా! 4

అత్యుగ్రంబుగ మృత్యుదేవి వివృతాస్యంబూని నిత్యంబు తా
నత్యాసన్నత బొంచి యుండుటను భీత్యావిష్టుడై మానవుం
డత్యంతంబును దిక్కెదో తెలియకే యల్లాడునేగాని ని
న్నత్యావశ్యక మంచు గొల్వడు గదయ్యా! లింగ! సర్వేశ్వరా! 4

జన్మప్రాప్తికి కర్మపుంజములు బీజప్రాయము ల్గా బున
ర్జన్మక్లేశ పరంపరావ్యథితుడై సంసారి తామాయ యం
దున్మగ్నుం డయి యుంటెగాని మది నిన్నున్నమ్మి నీపాద సే
వ న్ముక్తిం గనడేల గర్మల కిలన్ భస్మాంగ! సర్వేశ్వరా! 45

ఈ మర్త్యత్వ మనేకజన్మలకుగా నేపారు నిద్దానితో
నే ముక్తిం బడయంగ వచ్చు మరియుందేగా బునస్సంభవో
ద్దామక్లేశనివృత్తి యిద్ది తొలగన్ దౌర్భాగ్యుడై తానధ
స్స్థాయంబాత మగు న్నరుండు సుకృతక్షీణుండు సర్వేశ్వరా! 46

తైలక్షీణత దీపకాంతి యెటులం దగ్గున్ వయస్సేగ నా
శీలం దగ్గును తేజ మోజము, రుజాశ్లిష్టంబుగానై యొడల్,
లోలంబై మది, పొడుయోచనల కల్లోలంబునై బుద్ధి, యు
ద్వేలంబై జర, దేహి కష్ట తెరువుం దిక్కేది? సర్వేశ్వరా! 47

ఆధికారస్మయవిహ్వలాత్ములు మహాహంకారభావంబు సం
గ్రథితంబై పరపీడనాఘటన మారంభింతు రెంతైన దు
ష్ప్రథకుం బాలయి దూరుపా లయి పదభ్రంశంబుపాలై వృథా
వ్యథపాలై నిరయంబుపాలయి త్రిలోకాధీశ! సర్వేశ్వరా! 48

శీలంబు న్వ్రీడనాడి సిగ్గుచెడి శుష్కభూతవృత్తిం గడున్
వ్యాలోలంబుగ బుద్ధినిం బఱపుచున్ వర్తించుటేగాని యే
లీలం జూచిన పారమార్థికపు జోలింబోవ డేమందు? నీ
లూలామాలపు జీవిచైదము నిలన్ లోకజ్ఞ! సర్వేశ్వరా! 49

కట్టెండం బడకుండ పాంథులకు బ్రక్కన్ బాటలం జెట్టులం
బెట్టించుం జెఱువుల్ తటాకములును న్వేయించు సత్రంబులం
గట్టించున్ సుకృతాత్ము లెందు నయినం గర్కోటకుల్ పొట్టలం
గొట్టం జూచెద రేమిపోగదలయొక్కో యద్ది? సర్వేశ్వరా! 50

ఒక డన్నం బిడ దాన సున్న మిడు నింకొక్కండు వేఱొక్కడో
పికతో బావులు వైచి చెర్వులను ద్రవ్వింపంగ బూడ్పించు నిం
కొక, డొక్కం డిడ జెట్లు బాటదరులం దొక్కండు: పీకించు ని
ట్లొక దట్లై యొక డిట్టు లయ్యెద రిదేలో? దేవ! సర్వేశ్వరా! 51

పరవిద్యాసముపార్జనాభిరతిపై వ్యాసక్తులై రక్తులై
పరివర్జింతు రిదేల స్వీయము? స్వకాంతాముగ్ధసౌందర్య వి
స్ఫురణ గ్గాదని పణ్యకాంతల మృషామోహాంబునం జిక్కుపా
మరున ట్లున్న దిదెల్ల భక్తజనతా మందార! సర్వేశ్వరా! 52

తినుటల్ నిద్దుర వోవుటల్ కలయుటల్ తెల్లంబుగా నెల్లజీ
వ నికాయంబుల కీవొసంగినవి దేవా! అన్యజీవాళిక
న్నను నిమ్మానవు నందు గొప్పగుణ మెన్నన్ ధర్మమౌ నద్ది లే
ని నరుం డల్ల పశూపముం డగునురా నిక్కంబు సర్వేశ్వరా! 53

పొల మందు గలబీడు ముందుగ వినిర్మూలంబు గావించి యూ
వల బీజం బిడు సేద్యగాని వలె దత్త్వజ్ఞానసంపాదియై
తొలుదొల్తన్ విషయప్రలోభముల నిర్ధూతంబు గావించి నిన్
గొలువంగా నపవర్గ సౌఖ్యములు దక్కుం గాదె? సర్వేశ్వరా! 54

వనసీమన్ సుమమంజరీమధురసాస్వాదంబునన్ సొక్కి మో
ద నిరూఢి న్నినదించు మత్తమధుపేంద్రంబుం బలెన్ భావవీ
థిని నీ నామ సుధారసానుభవతృప్తిం దా బరాధీనుడై
ప్రణవోపాసకుడౌ ముముక్షు వెపుడున్ ఫాలాక్ష! సర్వేశ్వరా! 55

తనలో బుట్టెడు నింద్రియావళుల తత్తద్దుర్వికారాదు లె
ల్లను దొల్తం దమియింపకే విషయలీలాలోలతం జిక్కి తా
నిను గుర్తింప గలండె? యెట్టిడయిన న్నైక్యంబు మున్నింట గె
ల్చినగాదా మరిరచ్చగెల్చుట? కృపాస్నిగ్ధాత్మ! సర్వేశ్వరా! 56

కడగంటం దను జూచి వంతటనె తత్కాంతా పరిభ్రాంతుడై
కడకుం దా నొనరించు పూజలు పురస్కారంబు లేమూల నె
క్కడనో త్రొక్కగజేసి తద్విషయకాంక్షాలౌల్యముం బొందు నీ
బడుగుం జన్మకు ముక్తి దుర్లభముగా భావింతు సర్వేశ్వరా! 57

కాలం బెల్ల వృథాప్రవృత్తి గడవంగా బుచ్చి ప్రాణంబులం
గాలప్రేషితకింకరుల్ గుదిగొనంగా బూనుచో ముక్తి కిం
దా లో నెంచుట యిల్లుముట్టికొననం జల్లార్పగా నూతి దీ
నాలోచించెడి వానిచందము గదయ్యా! దేవ! సర్వేశ్వరా! 58

ఒక యుద్వేలనదీప్రవాహమున నేవో కట్టియల్ రెండు చే
రికగా గొంత గమించి దేని కది వేఱే చీలిపో నైన పో
లిక సంసారనదీప్రవహమున సంశ్లేషించి యీదార పు
త్రికసంయోగ వియోగముల్ నరుడు పొందగల్గు; సర్వేశ్వరా! 59

చదువుల్ నేరచి పట్టము ల్వడయుటల్ సర్వత్ర కుక్షింభరా
వ్యధమానం బగు జీవయాత్రకొఱకే యయ్యెం బరజ్ఞానపుం
జదువుల్ నేరిచి నీపదాశ్రయము గాంచంగా నిహాముత్రముల్
కుదురున్ జన్మకు సార్థకత్వ మది దక్కుంగాదె? సర్వేశ్వరా! 60

తనకంటె బరు డర్థవంతుడును విద్యావంతుడుం గల్గ రా
దని తానే యధికాధికుం డగుదునం చన్యోన్న తాసహ్య వ
ర్తనలం బొందెడు మూర్ఖు నెప్పుడును స్పర్థాద్వేషదోషాగ్ని యం
దున నిర్దగ్ధుని జేయుచుండెదవు గాదో? నీవ: సర్వేశ్వరా! 61

మతభేదంపు గుతర్కవాదముల సామర్థ్యంబునుం బూని యం
ధ తమోబంధురు లౌచు స్వీయమత మౌన్నత్యంబు నన్యంబు లా
మతము ల్గావని శుష్కబుద్ధి బ్రకటింపం జూతురా నీ కస
మ్మతమౌనట్టి మతం బొకండు బరికింపన్ లేదు పర్వేశ్వరా! 62

కొమ్మల్ రెమ్మలు వేఱు వేఱుగను దిక్కుల్ ప్రాకున త్లేక వృ
క్షమ్మందుం దిలకింప బోదె యొకటై కన్పట్టు చందాన, భా
వమ్ముల్ వేఱు మతాలు వేఱయినమం భావింపగా దైవ మే
కమ్మంచుం గ్రహియించు టియ్యది వివేకం బందు సర్వేశ్వరా!

ఒకగూట న్వసియించు పక్షి యెటు లయ్యుద్వేల ఝంఝూనిల
ప్రకటోపప్లవ మందు గూడు పడిపోవం బాటి యాకాశ మిం
కొకగూ డొందును జీవు డట్టుల జరాద్యుత్పాదనోత్పన్నమై
యొకదేహంబు నశింప నింకొకటి తా నూనండె? సర్వేశ్వరా! 64

అగ్గింగాలదు నీటనానదు లయంబై పోదు మున్నిటిలో
కగ్గంబోవదు గాలి కెండలకునున్ ఖడ్గంబునన్ వ్రీల దే
యెగ్గుం బొంద దికే యుపద్రవములం దీయాత్మ నిత్యం బగున్
నిగ్గుం దేలిన యాత్మరూపు డరయ న్నీవయ్య! సర్వేశ్వరా! ౬౫

క్రిమికీటంబుల బొంచి కప్పతిను నట్లే కప్పలన్ మ్రింగు స
ర్పము సర్పంబుల బట్టి చీల్చుకతినుం బక్షిప్రభుం డట్లు లో
కమునం దొక్కని గొట్టి యొక్కడు మనంగా జూచుటేగాని మృ
త్యుమహాదంష్ట్రలు తప్పుకో నయిన మర్త్యుండేడి: సర్వేశ్వరా! ౬౬

మును భస్మాసురు నొక్కని న్వినెద మిష్టో కోట్లకు న్మింతు రొ
క్కని మూర్ధంబున జేయిపెట్టి యొక డెక్కంజూచు నన్యార్థముల్
దనకుం జుబ్బనచూఱలై తనర స్వార్థం బాకృతిం గన్న యీ
జనునిం జూడ విచిత్ర మేమనెద నీ సంసృష్టి? సర్వేశ్వరా! ౬౭

రేపుల్ మాపు ననన్యబుద్ధిని భవచ్ఛ్రీనామచింతాసుధల్
తేపుల్ తేన్చుచు భక్తిభావయుతుడై దీపించు నవ్వానికిన్
రాపుల్వెట్టెడు జన్మకర్మ లవియెల్ల దీఱు నిశ్శేషమై
దాపుల్గా నపవర్గమార్గములు పొందంగల్గు - సర్వేశ్వరా! ౬౮

పూ వొక్కండు భవచ్ఛిరంబున నిడన్ మోదించి కొమ్మంచునున్
శ్రీవిభ్రాజదఖండమోక్షపదమేనిం గూర్తు, పద్యంబులం
బూవుల్గా నిటు నూటికిం బయిగ నిన్బూజించు చున్నాడరా!
నీ విస్తారకృపాత్మ యందు లవమేనిం జూపు సర్వేశ్వరా! ౬౯

నిను బూజింపని హస్తముల్ మఱిమఱి న్నీదివ్యనామంబు కీ
ర్తనము జేయని జిహ్వ నీదు మహిమల్ భావింపగాలేని భా
వనలు న్నిన్నెఱుగంగలేని చదువుల్ ప్రాల్మాలకే నీదు సే
వనముం జేయగలేని జీవనమునున్ వ్యర్థంబు సర్వేశ్వరా! 70

గంగా సాగర సంగమస్నపనము ల్గావించినం గాశి కే
కంగా జాలిన సత్తుచి త్తనుచు బల్కానం బ్రవేశించి ని
స్సంగంబుం బ్రకటించినన్ వృథయ నీ సద్భక్తి లేకుండు నే
నిం గైవల్యము లేదు లే దెవరికి న్లేదింక సర్వేశ్వరా! 71

గిరిశృంగాగ్ర ఝరీప్రవాహ మటులం గ్రేల్వారి తా యౌవనం
బురువేగంబున బోవు నిద్ది సత మంచూహించి కాంతా కుచో
పరి చేలాగ్రహైకతత్పరమతిన్ వర్తింప వార్ధక్యపుం
బరమాపద్దశ మర్త్యు డెట్లు నిను గొల్వంజాలు సర్వేశ్వరా! 72

అబ్ధిప్రావృత ధారుణీవలయ మేకైకాధిపత్యంబుగా
లబ్ధప్రాభవు లౌచు నేలిన ప్రభుల్ సమ్రాట్టులే బోవగా
లుబ్ధుండై నరు డీయెడల్ తిరముగా లోనెంచునే గాని ప్రా
రబ్ధంబు ల్దొలగంగ నమ్మి నిను గొల్వండేల? సర్వేశ్వరా! 73

విద్వత్సన్నుత మౌచు విశ్వజనతా విశ్వాసనీయంబునై
యద్వైతం బది యుండ మానవులు మాయావ్యాపృతిం జిక్కి నీ
యద్వంద్వం బగు మార్గము న్విడచి ద్వంద్వార్థంబుతో నీదు పా
ద ద్వంద్వంబును నమ్మి ముక్తిపద మందండేల? సర్వేశ్వరా! 74

విద్యల్ నేర్చుట విజ్ఞతం బడయుటల్ విజ్ఞానమార్గైక సం
వేద్యు న్నిన్నెఱుగంగ గాదె! భగవద్విజ్ఞాన శూన్యంబు లౌ
విద్యల్ మిథ్యలు నిన్నెఱింగెడి మహావిద్యం బ్రసాదింపవే
విద్యోతంబులు నాకు ముక్తిపథము ల్వే జిక్కు సర్వేశ్వరా! 75

విత్తం బార్జన చేసి కేవలమదావిష్టస్థితిన్ దుష్క్రియా
యత్తుండై చెడుకంటె మానవుడు తానన్యప్రజాపీడనా
వృత్తిం జెందగ నీని నిర్ధనతయే వేభంగుల న్మేలుగా
జిత్తం బందు దలంచి నిన్ను గొలువన్ శ్రేయంబు సర్వేశ్వరా! 76

ని ప్పిలాగున దూదికుప్పల బడన్ నిర్దగ్ధమై పోవునో!
గొప్పై యొప్పెడు నీదు భక్తి యొకయేకొంచెంబు వాటిల్లినం
కుప్పల్ కుప్పలు పాపకర్మము లటుల్ కూలంగ గాలుంగదే!
కప్పంగుత్తుకసామి! నీదుకృప నొల్కం జేయు సర్వేశ్వరా! 77

మును పేనాడొ యొనర్చినట్టి సుకృతంబుం బట్టికాదే! మహా
ధనికుండై జనియించె నిప్పుడు మదాంధగ్రస్తుడై చేయు పా
ప నికాయంబుల నెట్టిజన్మ పిదపం బ్రాప్తించునో! యెట్టి పా
ట్లనగూడం గలవో! యొకం డెఱుగ డోహో! యిద్ది; సర్వేశ్వరా! 78

జననీగర్భపరిచ్యుతుం డగుచు నైశ్వర్యంబు నెవ్వండునుం
గానిరాలే దికనేగునాడు వెనుకం గొంపోవ, గర్మం బదే
చనుదెంచున్ జననాంతరానుగమమై సౌఖ్యాదియోగంబు లా
జనుడుం బొందు గృతానుసారముగ నైజం బిద్ది; సర్వేశ్వరా! 79

ధన మెచ్చెన్ మద మెచ్చు దద్ధనమదాంధ్యం బన్యధిక్కారముల్
పొనరింపించును ప్రాయికంబుగ నిలన్ ముఖ్యంబుగా నీవ త
ద్ధనగర్వాంధున కంజనం బగు నటుల్ దారిద్ర్య మొక్కండు క
ల్పనముం జేసితి వద్భుతాద్భుతమురా! భవ్యాత్మ! సర్వేశ్వరా! 80

నరహింసాకరణప్రధానమతియై న్యాయేతరప్రక్రియన్
పరుసం గూర్చిన విత్త మేగతిని నిల్వం జాలు? బూర్వార్జిత
స్థిరవిత్తంబును గూడ లాగికొనిపోదే? చిల్మను గ్రుంగువా
డరయ న్వెన్కటి వెల్ల గ్రక్కుగతి విశ్వాధీశ! సర్వేశ్వరా! 81

తనకుం గల్గిన దానితోన ముద మందంబోడు కొండెత్తునన్
ధనము న్గూర్చిన లోభ మాఱదు పరద్రవ్యాపహార ప్రవృ
త్తిని లోకంబుల నెల్ల జట్టపగలందే దోచు పాపిష్ఠి మ
ర్త్యున కీలోభ మిదేమిలోభ మగు నో? యుగ్రాక్ష! సర్వేశ్వరా! 82

ధనికుం డైన రసజ్ఞు డైన ఘనవిద్యావంతు డైనన్ జగం
బున కెల్లం బ్రభు డైన భోగి యయినన్ భోగోపదేవేంద్రు డై
నను నీభక్తు డదేమికాక యొక డైనన్ మోక్షసంప్రాప్తి నిం
గనలేడుం జనలేడు సద్గతికి నిక్కం బిద్ది, సర్వేశ్వరా! 83

కుల మెంచం బనియేమి భక్తి కవివేకుల్? నీకు మాంసంపు టెం
గిళులం బెట్టిన కన్నవ న్వినమొకో? నిర్వాణలక్ష్మి దృగం
చలముల్ వానిపయిం బ్రసార మిడవే? జాతుల్ప్రధానంబులా?
యిలపైనం గుణముల్ప్రధానములు గానీ దేవ! సర్వేశ్వరా! 84

ధన మందో? గుణ మందొ? రూపబలవిద్యావృత్తు లందో? ప్రవ
ర్తన మందో? ప్రతివాని కేదొ యొకయర్థంబందు లోపించి యుం
డును లోపంబులు లేనివా డొకడునుం జూపట్ట డీసృష్టి నుం
డిన మర్మం బిది నీకె వేద్యముర కంతేకాలః సర్వేశ్వరా! 85

ధన మార్జించుట పెండ్లి చేసికొనుటల్ తా బిడ్డలం గంట యుం
క నెదో యెప్పటి కప్పు డున్న యటులే కన్పట్టు విశ్రామముం
గనని దీయెడలేని లంపటముతో గాలంబు వోవంగ నె
మ్మనము న్నీవయి నిల్పు టెన్నడుర కామధ్వంస! సర్వేశ్వరా! 86

మమతా శృంఖలము ల్వదల్చుకొని కామక్రోధలోభాది ష
ట్కమునుం దూలిచి సంగవర్జితులునై కాంతారమధ్యప్రదే
శములన్ ముక్కులు మూసి నిశ్చలతపశ్చర్య న్నిమీలద్దృగ
గ్రములం జూతురు నిన్ను జ్ఞాను లొకరే రమ్యాత్మ! సర్వేశ్వరా!

శతవర్షంబు లొసంగి తాయువు వృథాసంక్షీణమై శైశవ
స్థితి బాల్యస్థితి యౌవనస్థితి గతించెం జాలభాగంబు శే
షిత మౌ నిద్ది జరాభరగ్రసితమిస్సీ! యెట్టు లీదుస్థితిన్
మతి నిల్పి న్నుతియింప నీపదములన్ మర్త్యుండు? సర్వేశ్వరా!

తనువుల్ వాయుగత ప్రదీపకళికల్ తద్దారపుత్రాది బం
ధు నికాయంబు ఋణానుషంగికము విద్యుద్వల్లికా తుల్యము
ల్ధన ధాన్యాది సమస్త సంపదలు నిత్యం బెదియుం గా దహో!
జను లేలా జడు లౌచు నమ్మెదరు సంసారంబు? సర్వేశ్వరా! 89

ఎవ రేకర్మలు ముందు చేసికొని రట్టే వారి ప్రాగ్జన్మ క
ర్మ విశేషంబుగ మేళ్లు గీ ళ్ళనుభవింపం బుట్టువు ల్గాంతు రీ
వివరం బంతకు రూపకర్మగుణవై విధ్యం బిదెల్లం బున
ర్భవసిద్ధాంత నిరూపణం బగుగదే! భావింప సర్వేశ్వరా! 90

హరి యంచున్ హరు డంచు భేదము లివేలా? కల్పనల్చేసి పెం
చిరి ద్వేషంబులు మున్ను; నా డవిసెగల్ చిమ్మెం గదా! మారణా
ధ్వరవుం గుండము లందు నీ హరిహర ద్వంద్వంబు నేకంబుగా
గుఱుతింపం గలవారె విజ్ఞు; లుడురాట్కోటీర! సర్వేశ్వరా! 91

ఒక దేవాలయ మందు నీయునికి గా నూహింప నేలా! నిజా
నికి నీవుండని తా వొకండు గలదే? నీదర్శ నార్థంబు కా
శికి బోగా లభియించునే ఫలము? నిన్ జిత్తంబున న్నమ్ము వా
నికి నీవెక్కడ దర్శనం బిడవురా! నిర్ద్వంద్వ! సర్వేశ్వరా! 92

ఒకయ ప్డైహిక వాంఛలన్ విరతియా నొక్కప్పు డాసక్తి యా
నొకయ ప్డున్నటు లుండదొక్క యపుడీ యుల్లంబు బుద్ధీంద్రియ
ప్రకరంబుల్ దమ యిచ్చ యట్టుల విహారం బూను నేపాటి వా
రికి నైన న్మది నిల్కడం గనదురా! శ్రీకంఠ! సర్వేశ్వరా! 93

వ్రతము ల్బట్టిన చుట్టిన న్నిధులు తీర్థక్షేత్రముల్ మెట్టినన్
గ్రతువు ల్చేసిన కావ్యము ల్పలిపినన్ రాసుల్వడం గాసు లా
ర్జితముం జేసిన నేమిచేసినను నిన్ సేవించినం గాక ప్రా
ప్తిత నిర్వాణుడుగా డెవండును మహీభృద్వాస! సర్వేశ్వరా! 94

జనవంద్యోన్నత సద్యశోభిరతి సత్ప్రాశీల్యసంపత్తి స
జ్జన సాంగత్యము సర్వభూతహితవాంఛాబుద్ధి నీసత్పదా
ర్చన నిష్ఠా నిపుణంబు గాంచని నరుల్ భావింపగా మాతృ యౌ
వన కాంతార కుఠార ఘాతుఱిలుగదా! భస్మాంగ! సర్వేశ్వరా! ౯౫

కష్టం బైనను నిష్ఠురం బయిన నీకైంకర్యము ల్మాన ని
న్నష్టైశ్వర్యము లెవ్వియి మ్మనుచు నేనర్థింగా జోవ, సు
త్కృష్టం బౌ భవదీయ సేవ యిటులే యీవయ్య! యశ్మన్మనో
భీష్టం బిద్ది నమస్కరించెద నిదే యీశాన! సర్వేశ్వరా! ౯౬

మైకంబో? మఱపో? మనోభ్రమయొ? ఉన్మాదంబొ? దుర్మూర్ఛయో
వాకట్టో? పొడకట్ట నంతమున నిన్ బ్రార్థింప లేనేమొ? యి
ప్డే కేల్మోడ్చి "నమశ్శివాయ" యనుచు న్వేమాఱు నిన్వేడెదన్
నాకున్ దుఃఖనివృత్తిమార్గ మిడరా నాతండ్రి! సర్వేశ్వరా! ౯౭

నిధు లేలా యవి నీదు సన్నిధుల కంటెన్ మిన్న గావేమి నా
విధు లింకేమి భవ న్నుతుల్ కృతులు గావింపగనేగాక స
ద్బుధు లౌనౌ నన నోదయాంబుధి! ననుం బొందింపు నీ భక్తి, పె
న్నిధు లీవిచ్చిన యంత గొప్ప యనెద న్విశ్వజ్ఞ! సర్వేశ్వరా! ౯౮

సిగ పూ జాబిలితో జటావనమునం జిన్నారి గంగమ్మతో
నగజాత న్వెనువెంట గూర్చుకొని యన్నా! నందిపై నెక్కి నా
కగుపింపం జనుదెమ్ము! మై పులకితంబై పొంగిపోవంగ ని
న్ను గనుంగొందు ముదంబు గందుమనమందుం దేవ! సర్వేశ్వరా!

అర్థింతుం బరమార్థ జీవితపు సౌఖ్యశ్రీలు నా కీయవే!
స్పర్థాదుల్ నను నంట నీకువె! సిరుల్ వర్ధిల్లునాడున్ మహా
నర్థాహంకృతి నాకు దేకువె! మహాత్మా! నమ్రకమ్రాత్మతో
సార్థక్యంబును బొంద జాలెదనురా జన్మంబు సర్వేశ్వరా! 100

సోమార్ధస్ఫుటమస్తకాగ్రమకుటా! శుభ్రాంగవిద్యోతకా!
భూమిస్యందన! భోగిభూషణ! మహాభూమీధ్రబాణాసనా!
కామారాతి! కపాలధారి! కవితాకౌశల్యమే పారగా
నీమీదన్ శతకం బిదైనది దయం జేకొమ్ము! సర్వేశ్వరా! 101

మహిము న్గుత్తుక గండగత్తెరిడి నేమంబొప్ప బద్యంబులన్
రహిసీరంగ లిఖించి తాళదళము ల్వైవంగ స్రోతస్వినిన్
మహిమ న్వచ్చెడిపద్యముల్ శతకము న్గావించె నన్నయ్యయా
మహిమల్ నాకడలేవు దీని గొనుమా! మాయయ్య! సర్వేశ్వరా!

శేషుం డైనను బ్రహ్మదేవుడయినన్ జిహ్వల్ సహస్రంబుతో
భాషానాధుడ నన్న మేటిప్రథతో వర్ణింపగా లేరు నిన్
ఈషణ్మాత్రుడ నీపయిన్ శతక మేనెట్లో వెలారించితిన్
దోషం బెన్నక స్వీకరింప గదవే! దోషజ్ఞ! సర్వేశ్వరా! 103

ఖగరాడ్వాహనవందితా! ఫణిపతిగ్రైవేయ! మత్తేభముల్
తగ శార్దూలము లివ్వి కూర్చితి గజేంద్రవ్యాఘ్రచర్మాంబరుం
డగు నీ కియ్యవి నూటయెన్మిదిటి నేనర్పించు చున్నాడ బ్రీ
తిగ నీ వివ్వి పరిగ్రహింపుము! ననుం దీవింపు సర్వేశ్వరా! 104

రవిచంద్రాగ్నిలలోచనా! సుకవితా రాజ్యాభిషిక్తుల్ మహా
కవు లిట్లెందఱొ పెక్కు సత్కృతు లిడంగా నేల యీకొద్ది కొ
ద్దివి యంచాడక స్వీకరింపు మనురక్తిన్ నిల్పు మాంధ్రావనిన్
రవిచంద్రు ల్గలయంతకాల మిరవారంజేసి, సర్వేశ్వరా! 105

కృతిసంతాన మిదెల్లయుం దఖిలమై యింపొందు బెంపొందు నీ
క్షితియందున్ క్షతిఁబొందు దక్కినవి నిక్షేపాత్మజారామ కూ
ప తటాకాలయముల్ నిజంబుగ ధనప్రాప్తంబు లే నన్నియుం
గృతి నీకిద్ది యొసంగెదం గొనగదే! కేలొగ్గి - సర్వేశ్వరా! 106

త్రలపుల్ తీవెలుసాగి కైత విరిపూతల్ పూవులైనట్టి యీ
తెలుగుం బద్దెపు బూలపూజ యిటు బత్తిం జేసితి న్నీకు, మై
పులకింపం దిలకింతు నీదయిన రూపుం జూపవే, సామి! పు
ట్టు లికెన్నండును గల్గనట్టి పయిమెట్టుం గందు, సర్వేశ్వరా!

మునిసంపూజిత చందమామ కొక నూల్పోగట్లు నీకున్ సమ
ర్పణముం జేసితి పింజలాన్వయుఁడ దేవాంగుండ నిష్ఠం ద్వద
ర్పనమే జీవన మట్లు వర్తిలిన సుబ్రహ్మణ్య జ్యేష్ఠాత్మజుం
డను నీభక్తుఁడ సోమశేఖరుడ నన్మన్నింపు సర్వేశ్వరా! 108